


**తెలంగాణది** మహత్తరమైన పోరాటాల చరిత్ర. ప్రపంచానికే పాఠాలు నేర్పిన మహోజ్జ్వల ఉద్యమగాథ. భారతదేశ జాతీయోద్యమాన్ని మించిన రోమాంచిత ఘట్టం. ఆరు దశాబ్దాల అణచివేత సంకెళ్లను తెంచుకున్న విజయ గాథ. ఎక్కడినుంచి వస్తున్నామో తెలియకపోతే... ఎటు పోవాలో కూడా అర్థం కాదంటారు. చరిత్ర చదవకుండా భవిష్యత్తును నిర్మించలేం. గతం తెలుసుకోకుండా గమ్యాన్ని నిర్ణయించుకోలేం. ప్రతిజాతి తన ఘనమైన గత వైభవాన్ని, పోరాటాలను, త్యాగాలను, విజయాలను నిత్యం గానం చేస్తూనే భవిష్యత్ తరాలకు అందిస్తుంది. అలాంటి వీరోచిత పోరుగానం తెలంగాణ ఉద్యమం. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో దండి యాత్ర, సహాయ నిరాకరణోద్యమం, క్విట్ ఇండియా వంటి పోరాట ఘట్టాలు ఉన్నట్టే... మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ మరపురాని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఆ అద్భుత ఘట్టాలను సృష్టించిన చరిత్ర కేసీఆర్‌ది. బీఆర్‌ఎస్ పార్టీది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేరుతో తెలంగాణ ఆరు దశాబ్దాల అణచివేత, విధ్వంసం, మూడు తరాలు పీడనకు లోనైంది. ఈ నేపథ్యంలో ఒక తరానికి ఆత్మగౌరవ పోరాటం నేర్పి తెలంగాణ విముక్తి ఎట్ల అయ్యిందో తెలుసుకోవాల్సిన సందర్భం ఇది. ఈ పోరాటంలో హీరోలు ఎవరు? విలన్లు, శిఖండులు ఎవరు? ఎవరి పాత్ర ఏమిటో తెలుసుకొని మసలుకోవాల్సిన అనివార్యతలు నెలకొన్న కాలం ఇది.

శత్రువు ఎప్పుడూ కుట్రలు చేస్తూనే ఉంటాడు. తెలంగాణ ఏర్పాటుతో నష్టపోయిన శక్తులు ఇప్పుడు మళ్లీ ఏదో రూపంలో పెత్తనం కోసం ఆరాట పడుతున్నాయి. కాబట్టి, ఇది మరింత అప్రమత్తంగా అడుగులు వేయాల్సిన సందర్భం. ఆత్మగౌరవం, అస్తిత్వం ప్రమాదంలో పడుతున్నప్పుడు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేయకపోతే తప్పు చేసినవాళ్లమవుతాం. స్వీయ రాజకీయ అస్తిత్వం లేకపోతే... తెలంగాణ ప్రయోజనాల కోసం పట్టుబట్టే వాడేలేడు. నాడు.. నేడు.. ఏనాడైనా తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు ఉన్న ఒకే ఒక్క ప్రతినిధి బీఆర్‌ఎస్. తెలంగాణ ఇంట పుట్టిన పార్టీ బీఆర్‌ఎస్. తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి పరిరక్షకుడు కేసీఆర్.





### చారిత్రక అవసరంగా బీఆర్‌ఎస్

తెలంగాణ ఉద్యమంలో ఏర్పడిన రాజకీయ శూన్యతను భర్తీచేసి, అసంతృప్తితో రగులుతున్న ప్రజలను రాష్ట్ర ఏర్పాటు దిశగా టీఆర్‌ఎస్ (బీఆర్‌ఎస్) నడిపించింది. తెలంగాణ ఏర్పాటు ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రాజకీయంగా బీఆర్‌ఎస్ విజయవంతమైంది. అయితే, అది ఒక్కరోజులో సాకారం కాలేదు. బీఆర్‌ఎస్ పార్టీని స్థాపించేందుకు పురికొల్పిన సందర్భాలు అనేకంగా ఉన్నాయి. నాడు వర్షాభావ పరిస్థితులు, బోర్లు, బావుల్లో నీరు లేకపోవడం రైతులను సంక్షోభంలోకి నెట్టింది. అప్పుల భారం పెరిగిపోయి తెలంగాణ వ్యాప్తంగా 1997– 2000 మధ్యకాలంలో వేలాదిమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వ్యవసాయం భారమై బతకలేని దుస్థితి దాపురించింది. ఇటువంటి పరిస్థితులు ఒకవైపు నెలకొంటే మరోవైపు చంద్రబాబు ప్రభుత్వం కరెంటు చార్జీలను పెంచింది. ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చారు. వీటిని నిరసిస్తూ తొమ్మిది వామపక్ష సంఘాలు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చాయి. ఊరేగింపుగా వస్తున్నవారిపై పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు మరణించారు. ఈ ఘటన అప్పటికే డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న కేసీఆర్‌ను తీవ్రంగా కలచివేసింది. దీంతో 2000 సెప్టెంబర్‌లో చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రైతుల దయనీయ పరిస్థితిని ఆ లేఖలో కండ్లకు కట్టారు. అంతకు ముందే చంద్రబాబు రూపొందించిన విజన్ 2020 డాక్యుమెంట్‌నూ కేసీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. దళిత, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీల ప్రసక్తిలేని, తెలంగాణ అభివృద్ధిని గురించి అసలు ప్రస్తావించని ఆ విజన్ డాక్యుమెంట్ తమకు 420 డాక్యుమెంట్‌తో సమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బహిరంగలేఖ రాసి ఊరుకోలేదు. ఒక్క కరెంట్ చార్జీలే కాదు

## మిలియన్ మార్చ్... మిలీనీయం వండర్

2011 మార్చి 10న నిర్వహించిన మిలియన్‌మార్చ్ మిలీనీయం వండర్‌ను సృష్టించింది. దీన్ని విఫలం చేయాలని సమైక్యపాలకులు తెలంగాణ అంతటా నిర్బంధం ప్రయోగించారు. జిల్లాల సరిహద్దులు సహా హైదరాబాద్ నగరంలోనూ రాకపోకలపై సాయుధ బలగాల పహారా ఉంచారు. తెలంగాణ అంతటా ఇనుప కంచెలు నాటించారు. అయినాసరే సాయుధ పోలీసుల జల్లెడ నుంచి తప్పించుకొని వేలాది మంది ప్రజలు ట్యాంక్‌బండ్ పైకి చేరుకున్నారు. సర్కారు అణచివేతకు ఆగ్రహావేశాలకు గురైన ప్రజలు సీమాంధ్రకు చెందిన కొంతమంది విగ్రహాలను ధ్వంసం చేశారు.

